పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 శనివారం 10-10-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## భూ వివాద రహిత తెలంగాణే ప్రజాప్రభుత్వ లక్ష్యం

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



2లో

సుమారు 125 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి సమగ్ర భూ సర్వేకు శ్రీకారం చుట్టడం జరిగింది. భూ వివాదాలు లేని తెలంగాణను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమగ్ర

## ఎల్‌నినో ప్రభావంపై
# సీఎం సమీక్ష

- 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు
- ఎల్‌నినో ప్రభావంపై సీఎం ప్రత్యేక సమీక్ష
- రైతుల సమస్యలపై మంత్రులతో చర్చ
- రూ.20 వేల కోట్ల ప్యాకేజీ కోసం కేంద్రానికి విజ్ఞప్తి
- సాగునీరు, తాగునీరు, విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నెల 12న మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై



2లో

## ప్రజల విశ్వాసాన్ని ఈసీ కోల్పోతోంది



- అధికారంలో ఉన్నవారికి ఈసీ రక్షణ కవచం కాదన్న హరీశ్
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- అన్నిటికన్నా ప్రజాస్వామ్యం గొప్పదని వ్యాఖ్య

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికల సంఘం - మిగతా 2 లో

## ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా?

- ప్రజా తీర్పును గౌరవించడం కాంగ్రెస్‌కు అలవాటు లేదన్న కిషన్ రెడ్డి
- రాహుల్ గాంధీ తీరులో ప్రమాదకర ధోరణులు కనిపిస్తున్నాయని విమర్శ
- ఫలితాలు వ్యతిరేకిస్తే రాజ్యాంగ సంస్థలపై కాంగ్రెస్ విష ప్రచారం చేస్తుందని మండిపాటు - మిగతా 2 లో



## రాష్ట్రపతిని కలిసిన ఇండియా కూటమి నేతలు

"ఓట్ల దొంగతనం"పై రాష్ట్రపతికి ఫిర్యాదు చేసిన విపక్షాలు

- ఆరోపణలకు ఆధారాలు సమర్పించాలని రాష్ట్రపతి కోరినట్లు వెల్లడించిన రాహుల్
- ప్రధాని, హోంమంత్రి, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని ఆరోపణ
- సీఈసీ రాజీనామా చేయాలని, బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరపాలని డిమాండ్
- సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిన విపక్ష కూటమి



2లో

దేశంలో "ఓట్ల దొంగతనం" (జశీవ ఎష్ట్రశీతీఱ) జరుగుతోందంటూ తాము చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తమను కోరినట్లు లోక్‌సభ విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వెల్లడించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్

## నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంతో.. ట్రంప్ అసహనం

- నోబెల్ శాంతి పురస్కారం దక్కకపోవడంపై ట్రంప్ అసంతృప్తి
- విజేత నవీ పిళ్ళైను విమర్శిస్తూ చేసిన పోస్టును రీషేర్
- దక్షిణాఫ్రికా న్యాయ నిపుణురాలు నవీ పిళ్ళైకు 2026 శాంతి బహుమతి
- అంతర్జాతీయ నేరాలపై ఆమె పోరాటానికి గుర్తింపుగా పురస్కారం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి బహుమతిని ఆశించి మరోసారి భంగపడ్డారు. తాను ఆశించిన 2026 - మిగతా 2 లో

## పాక్ ప్రభుత్వాన్ని 'ఫామ్ 47 సర్కార్' అన్న భారత్ అసలు దాని అర్థం ఏంటి?

- ఐరాస వేదికగా షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వాన్ని 'ఫామ్ 47 సర్కార్' అన్న భారత్
- పాకిస్థాన్ ఎన్నికల్లో 'ఫామ్ 45' అనేది ప్రతి పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓట్ల వివరాలను చూపించే పత్రం
- 'ఫామ్ 47' నియోజకవర్గం స్థాయిలో ఫలితాలను చూపించే డాక్యుమెంట్
- 2024 ఎన్నికల్లో ఫామ్ 45, ఫామ్ 47 వివరాలు సరిపోలలేదన్న పీటీఐ
- ఫామ్ 47లో అక్రమాలు చేశారని ఆరోపించే కోణంలోనే కొత్త పదబంధంతో విమర్శలు - మిగతా 2 లో



## తమిళనాడు ఉప ఎన్నికల ఫలితాలు

విజయ్ పార్టీ గెలుపుపై స్టాలిన్ స్పందన



- తమిళనాడు ఉపఎన్నికల్లో అధికార టీవీకే విజయం
- ఇది ద్రోహ రాజకీయాల తాత్కాలిక గెలుపన్న స్టాలిన్
- మైనారిటీ ప్రభుత్వాన్ని మెజారిటీగా మార్చే కుట్ర అని విపక్షాల ఆరోపణ
- డబ్బు, అధికార దుర్వినియోగంతోనే గెలిచారంటూ విమర్శలు - మిగతా 2 లో

## భద్రతా వలయంలో ఢిల్లీ!



2 లో..

- అన్ని అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న అమిత్ షా
- సీఈసీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల భారీ నిరసనలకు పిలుపు
- ఢిల్లీలో 20 వేల మంది బలగాలతో కఠిన భద్రతా ఏర్పాట్లు
- 57 మెట్రో స్టేషన్ల మూసివేయాలన్న పోలీసులు.. పలు రైళ్ల సర్వీసులు రద్దు
- జంతర్ మంతర్ వద్ద నిరసనకు పోలీసుల అనుమతి నిరాకరణ
- పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమీక్షలు

## నోయిడా విమానాశ్రయానికి మోదీ పేరు
# యోగి సర్కారు కీలక నిర్ణయం!

- పేరుమార్పు తీర్మానానికి యోగి మంత్రివర్గం ఆమోదం
- మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్ణయం
- మోదీకి రాష్ట్రంతో ప్రత్యేక అనుబంధం ఉందన్న యోగి
- విమానాశ్రయం తొలి దశను మార్చిలో ప్రారంభించిన ప్రధాని మోదీ
- తొలి దశలో ఏడాదికి 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలు

ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాలో ఉన్న జెవార్ అంతర్జాతీయ విమానాశ్రయం పేరును మార్చాలని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇకపై ఈ విమానాశ్రయాన్ని 'నరేంద్ర మోదీ అంతర్జాతీయ విమానాశ్రయం'గా పిలవనున్నారు. ప్రధాని మోదీ ప్రజా సేవలో 25 ఏళ్లు



2లో

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పుపై చంద్రబాబు స్పందన



2 లో..

- స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లపై ఏపీ ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత
- 50 శాతం రిజర్వేషన్ల పరిమితి దాటరాదన్న హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు
- కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా బీసీలకు అండగా ఉంటామన్న చంద్రబాబు

## ప్రజల విశ్వాసాన్ని ఈసీ కోల్పోతోంది

మొదటిపేజీ తరువాయి – (ఈసీ) వెన్నెముక వంటిదని, అది అధికారంలో ఉన్నవారికి రక్షణ కవచంలా మారకూడదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పనితీరు, నియామకాలపై వస్తున్న ప్రశ్నలతో రాజ్యాంగ పునాదులు బలహీనపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా సవరణలో (సర్) భాగంగా పెద్ద ఎత్తున ఓట్లను తొలగించడం వల్లే ఈసీపై ప్రజలకు నమ్మకం పోతోందన్నారు. "ప్రజాస్వామ్యం అన్నింటికన్నా గొప్పది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడంలో విఫలమైతే, అందుకు బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలి" అని హరీశ్ రావు స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 324, 325, 326 ప్రకారం స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలు జరగాలని గుర్తుచేశారు.

## ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా?

మొదటిపేజీ తరువాయి – కాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రజా తీర్పును గౌరవించడం అలవాటు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. రాహుల్ గాంధీ పనితీరులో ఒక వింత, ప్రమాదకరమైన ధోరణి కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. వారికి అనుకూలంగా ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా? అని ప్రశ్నించారు. ఫలితాలు వ్యతిరేకంగా వస్తే రాజ్యాంగ సంస్థలపై విష ప్రచారం చేస్తారా? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయనప్పుడల్లా ఎన్నికల సంఘం, కాగ్, న్యాయవ్యవస్థ, పార్లమెంట్ వంటి రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయడం అలవాటుగా మార్చుకుందని ఆయన ఆరోపించారు. ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పుడు, రాజ్యాంగ సంస్థలు అవినీతిమయమయ్యాయని కాంగ్రెస్ నేతలు ఆరోపణలకు దిగుతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ కీలకమైన సంస్థలపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని దెబ్బతీసే లక్ష్యంతోనే కాంగ్రెస్ ఇలాంటి ప్రచారాలు చేస్తోందని ఆయన విమర్శించారు.

## తమిళనాడు ఉప ఎన్నికల ఫలితాలు

మొదటిపేజీ తరువాయి – తమిళనాడులోని ధరాపురం, మధురాంతకం అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉపఎన్నికల్లో అధికార తమిళగ వెట్రి కళగం (టీవీకే) విజయం సాధించింది. అయితే, ఈ ఫలితాలపై డీఎంకే అధ్యక్షుడు ఎం.కే. స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. ఇది "ద్రోహ రాజకీయాల తాత్కాలిక విజయం" అని అభివర్ణించిన ఆయన, "తప్పుడు ప్రతిష్ఠ రాజకీయాల పతనం మొదలైంది" అని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియా వేదికగా శుక్రవారం స్టాలిన్ స్పందిస్తూ, అధికార టీవీకేకు వ్యతిరేకంగా పోలైన ఓట్లను గమనిస్తే, మెజారిటీ ప్రజలు ఆ పార్టీని తిరస్కరించినట్లేనని విశ్లేషించారు. ఎమ్మెల్యేల బేరసారాలు, ఇతర పార్టీల నేతలను ప్రలోభపెట్టడం, కక్ష సాధింపు చర్యలు, అనాగరిక చర్యలను మానుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో రీల్స్ చేయడంపై కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి విజయ్ దృష్టి సారించాలని హితవు పలికారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకే ఇద్దరు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి అధికార పార్టీలో చేరడం వల్లే ఈ ఉపఎన్నికలు వచ్చాయని స్టాలిన్ ఆరోపించారు. దీనిని ఆయన "ప్రజాస్వామ్య హత్య"గా పేర్కొన్నారు. ధన బలం, అధికార దుర్వినియోగం, పోలీసు బలంతోనే టీవీకే గెలిచిందని విమర్శించారు. ముఖ్యమంత్రి విజయ్ కేవలం తన సినీ ఇమేజ్‌తో రాజకీయాలు చేస్తున్నారని, సొంతంగా మెజారిటీ సాధించలేక ఎమ్మెల్యేల బేరసారాలతో ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకున్నారని దుయ్యబట్టారు. విజయ్ ఈ రెండు నియోజకవర్గాల్లో నాలుగు రోజుల పాటు పర్యటించి, టీ దుకాణాలను సందర్శించడం, ట్రాక్టర్ నడపడం వంటివి చేయడంపై ఆయన ఎద్దేవా చేశారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె. పళనిస్వామి కూడా టీవీకే విజయం తాత్కాలికమేనని వ్యాఖ్యానించారు. అధికార దుర్వినియోగం, విచ్చలవిడి డబ్బు పంపిణీతోనే వారు గెలిచారని ఆరోపించారు. తమ పార్టీ ఎమ్మెల్యేలతో బేరసారాలు సాగించి, మైనారిటీ ప్రభుత్వాన్ని మెజారిటీగా మార్చుకునే దురుద్దేశంతోనే టీవీకే ఈ ఉపఎన్నికలను కొనితెచ్చిందని విమర్శించారు.

## నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంతో.. ట్రంప్ అసహనం

మొదటిపేజీ తరువాయి – నోబెల్ శాంతి పురస్కారం దక్కకపోవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ ఏడాది విజేతగా నిలిచిన దక్షిణాఫ్రికా మానవ హక్కుల న్యాయ నిపుణురాలు నవీ పిళ్లైతో పాటు, అవార్డును ప్రకటించిన నార్వేజియన్ నోబెల్ కమిటీని విమర్శిస్తూ చేసిన ఒక పోస్టును ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో రీషేర్ చేశారు. శుక్రవారం నోబెల్ శాంతి బహుమతి ప్రకటన వెలువడిన కొద్ది గంటలకే ట్రంప్ ఈ మేరకు స్పందించారు. తన మాజీ న్యాయవాది డేవిడ్ షోయెన్ చేసిన ఒక పోస్టును ఆయన పంచుకున్నారు. "ఐక్యరాజ్యసమితికి చెందిన నవీ పిళ్లైకు ఈ పురస్కారాన్ని అందజేయడం ద్వారా నోబెల్ కమిటీ కోలుకోలేని విధంగా అవమానానికి గురైంది. ఒకప్పుడు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ శాంతి బహుమతి విలువను ఇది తగ్గించింది" అని ఆ పోస్టులో పేర్కొన్నారు. నవీ పిళ్లై అమెరికా, ఇజ్రాయెల్ దేశాలను తీవ్రంగా ద్వేషిస్తారని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ హమాస్‌కు అండగా నిలిచారని అందులో ఆరోపించారు. గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడిందని ఆమె నేతృత్వంలోని ఐరాస కమిషన్ నివేదించడాన్ని ఒక "ప్రహసనం"గా అభివర్ణించారు. అదే సమయంలో, అబ్రహం ఒప్పందాలు, బందీల విడుదల, రష్యా-ఉక్రెయిన్ యుద్ధ నివారణకు ట్రంప్ చేసిన కృషిని కొనియాడుతూ, ఆయనకే నోబెల్ దక్కాలని ఆ పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు, 2026 సంవత్సరానికి గాను నోబెల్ శాంతి బహుమతిని దక్షిణాఫ్రికాకు చెందిన 85 ఏళ్ల నవీ పిళ్లైకు నార్వేజియన్ నోబెల్ కమిటీ ప్రకటించింది. యుద్ధ నేరాలు, మారణహోమాలు, మానవ హక్కుల ఉల్లంఘనలకు బాధ్యులైన వారిని గుర్తించి, చట్టానికి కట్టబెట్టడంలో ఆమె చేసిన సుదీర్ఘ పోరాటానికి ఈ గుర్తింపు దక్కినట్లు కమిటీ తెలిపింది. గతంలో ఆమె ఐరాస మానవ హక్కుల హైకమిషనర్‌గా, అంతర్జాతీయ న్యాయస్థానం న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ అవార్డు విషయం తెలిసే సమయానికి నవీ పిళ్లై జర్మనీలోని న్యూరెమ్‌బర్గ్ కోర్టులో ఒక కార్యక్రమంలో ఉన్నారు. ఈ వార్త తెలియగానే ఆమె చమత్కరిస్తూ, "మీరు ఇంకాస్త గట్టిగా చప్పట్లు కొడితే, ఈ బహుమతిని నేను ట్రంప్‌తో పంచుకుంటా" అని వ్యాఖ్యానించడంతో అక్కడ నవ్వులు పూశాయి. ట్రంప్ చాలాకాలంగా నోబెల్ శాంతి బహుమతిని ఆశిస్తున్నారు. ఈ ఏడాది పాకిస్థాన్ ప్రధాని ఆయన పేరును నామినేట్ కూడా చేశారు.

## భద్రతా వలయంలో ఢిల్లీ!

మొదటిపేజీ తరువాయి – ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ, ప్రతిపక్ష ఇండియా కూటమి తలపెట్టిన భారీ నిరసనల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ కట్టుదిట్టమైన భద్రతా వలయంలోకి వెళ్లింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. 20,000 మందికి పైగా పోలీసులు, పారామిలిటరీ బలగాలను మోహరించి, దేశ రాజధానిలో భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన అధికారిక పర్యటనలు, అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్నారు. గత రెండు రోజులుగా ఆయన ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, భద్రతా చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, ఈరోజు జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన నిరసన ప్రదర్శనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. భద్రతా చర్యల్లో భాగంగా, ఢిల్లీలోని 57 మెట్రో స్టేషన్లను రెండు రోజుల పాటు మూసివేయాలని పోలీసులు మెట్రో అధికారులను కోరారు. అలాగే, న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు వచ్చే పలు రైళ్లను ఈరోజు రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. జంతర్ మంతర్ పరిసరాల్లో సీసీటీవీలు, ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలతో నిఘాను కట్టుదిట్టం చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నివాసం, ఈసీ కార్యాలయం వద్ద ఇప్పటికే ఉన్న జడ్ం భద్రతతో పాటు భారీగా భద్రతను పెంచారు. ఇదిలా ఉండగా, ఢిల్లీకి వస్తున్న తమ కార్యకర్తలను నాగ్‌పుర్, భోపాల్ వంటి నగరాల్లోనే పోలీసులు అడ్డుకుంటున్నారని సీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియా పోస్టులపై కూడా ప్రత్యేక నిఘా పెట్టినట్లు అధికారులు వెల్లడించారు.

### నోయిడా విమానాశ్రయానికి మోదీ పేరు యోగి సర్కారు కీలక నిర్ణయం!

మొదటిపేజీ తరువాయి – పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రివర్గం తీర్మానాన్ని ఆమోదించిందని తెలిపారు. శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో మొత్తం 39 ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. అనంతరం మీడియాతో మాట్లాడిన యోగి.. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌తో ప్రధానికి ప్రత్యేక అనుబంధం ఉందని, వారణాసి నుంచి ఎంపీగా ఎన్నికైన ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతోందని చెప్పారు. 2017కు ముందు రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉండేవని యోగి పేర్కొన్నారు. ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారులు, మెట్రో, రీజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ వ్యవస్థలతో రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగయ్యాయని తెలిపారు. అయోధ్య రామమందిర నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్ అభివృద్ధి వంటి కార్యక్రమాలను కూడా ప్రస్తావించారు. జెవార్‌లో నిర్మిస్తున్న నోయిడా విమానాశ్రయం ఉత్తర్‌ప్రదేశ్‌కు అందించిన గొప్ప బహుమతిగా యోగి అభివర్ణించారు. ఇది భవిష్యత్తులో దేశంలోనే కీలక విమానయాన కేంద్రంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విమానాశ్రయం తొలి దశను ప్రధాని మోదీ ఈ ఏడాది మార్చిలో ప్రారంభించారు. మొదటి దశలో ఏడాదికి సుమారు 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యం ఉండనుంది. నాలుగు దశల నిర్మాణం పూర్తయితే ఆసియాలోనే అతిపెద్ద విమానాశ్రయాల్లో ఒకటిగా నిలవనుంది.

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పుపై చంద్రబాబు స్పందన



మొదటిపేజీ తరువాయి – స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రయత్నాలకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం ఈరోజు కొట్టివేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదంటూ గతంలో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ఈ సందర్భంగా సమర్థించింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో కలిపి మొత్తం కోటా 50 శాతం మించకూడదన్న నిబంధనను హైకోర్టు గుర్తుచేయడం సమంజసమేనని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. న్యాయస్థానాల తీర్పులు ఎలా ఉన్నప్పటికీ, తమ కూటమి ప్రభుత్వం బీసీలకు పూర్తిస్థాయిలో రాజకీయంగా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు పార్టీ తరఫున అధిక శాతం సీట్లు కేటాయించి, వారి రాజకీయ ప్రాధాన్యాన్ని కాపాడతామని స్పష్టం చేశారు. బీసీలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు దక్కడాన్ని వైసీపీ సహించలేకపోయిందని చంద్రబాబు ఆరోపించారు. అందుకే కోర్టులకు వెళ్లి, బీసీల రాజకీయ వాటాను అడ్డుకునేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం బీసీల కోటాను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడం వల్ల బీసీలు సుమారు 16,800 పదవులు కోల్పోయారని ఆయన గుర్తుచేశారు.

## భూ వివాద రహిత తెలంగాణే ప్రజాప్రభుత్వ లక్ష్యం



మొదటిపేజీ తరువాయి – భూ రీ--సర్వేను ఏడాదిన్నరలో పూర్తి చేసేలా పటిష్ఠ కార్యాచరణతో ముందుకు సాగుతున్నాము. డా. బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సర్వే పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన అధికారులతో భూ సర్వే పురోగతిపై సమీక్ష నిర్వహించడం జరిగింది. రీ--సర్వేను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించేందుకు 7 జోన్లకు ఒక్కో జోన్‌కు రెవెన్యూ , సర్వే విభాగాల నుంచి ఇద్దరు చొప్పున మొత్తం 14 మంది అధికారులను నియమించాము. సర్వేలో వేగం ,నాణ్యతతో పాటు ప్రతి దశలోపర్యవేక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేయడం జరిగింది. రీ--సర్వేను రాష్ట్రస్థాయి నుంచి నిరంతరం పర్యవేక్షించేందుకు హైదరాబాద్‌లో ప్రత్యేక డాష్‌బోర్డును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించాను. సర్వే పురోగతి, రోజువారీ పనితీరు, గ్రామాల వారీగా పూర్తయిన సర్వే, పనిచేస్తున్న సర్వే బృందాలు, ఉపయోగిస్తున్న రోవర్లు, వాటి లొకేషన్ వంటి వివరాలన్నీ డాష్‌బోర్డులో రియల్‌టైమ్‌లో కనిపించేలా టెక్నాలజీని వినియోగించాలని సూచించడం జరిగింది. రాష్ట్రంలో తొలి దశలో 365 నక్షాలేని గ్రామాల్లో అలాగే జిల్లాకు 70 గ్రామాల చొప్పున 2,240 మొత్తం 2768 గ్రామాల్లో రీసర్వే సాగుతుంది. ఇప్పటివరకు 245 గ్రామాల్లో సర్వే పూర్తి చేయడం జరిగింది. రీ--సర్వే ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైయింది. ప్రతి వారం రాష్ట్రస్థాయిలో అధికారులు సమీక్ష నిర్వహించాలని, ప్రతి 15 రోజులకు స్వయంగా సమీక్షించి పురోగతిని పరిశీలిస్తానని, రీ--సర్వే పేరుతో స్థానికంగా ఎవరైనా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేయడం జరిగింది. ఎర్రవల్లిలో 385 ఎకరాలలో 45 ఎకరాలు తక్కువ ఉంది. సర్వే కోసం మరొక సారి నోటీసులు ఇవ్వడం జరిగింది. ఎర్రవల్లిలో అసైన్డ్ భూములు కొన్ని చేతులు మారాయి వాటిని గుర్తించి చర్యలు తీసుకుంటాము. నిబంధనలకు విరుద్దంగా అసైన్డ్ ల్యాండ్ ఉంటే వాటిని పేదలకు పంచుతాం అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేయడం జరిగింది.

# రాష్ట్రపతిని కలిసిన ఇండియా కూటమి నేతలు



మొదటిపేజీ తరువాయి – కుమార్ చుట్టూ అలుముకున్న వివాదంపై శుక్రవారం ఇండియా కూటమి నేతలు రాష్ట్రపతిని కలిసిన అనంతరం ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ సహా పలువురు విపక్ష నేతల ప్రతినిధి బృందం రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపది ముర్ముతో సమావేశమైంది. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని, భారత ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వారు రాష్ట్రపతికి ఒక వినతిపత్రం సమర్పించారు. సమావేశం అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కలిసి భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని రాష్ట్రపతికి తెలియజేశామని చెప్పారు. "మా ఆరోపణలను నిరూపించేందుకు ఆధారాలు ఇవ్వాలని ఆమె కోరారు. ఆమెకు సమయం ఉన్నప్పుడు తప్పకుండా ఆధారాలను సమర్పిస్తాం" అని రాహుల్ తెలిపారు. రాష్ట్రపతి తమ వాదనలను తిరస్కరించలేదని, ప్రశ్నించలేదని, సమావేశం సంతృప్తికరంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించి, ప్రధాన న్యాయమూర్తికి కూడా ఒక వినతిపత్రం అందజేస్తామని రాహుల్ ప్రకటించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. రాష్ట్రపతి తమ వాదనలను ఓపికగా విన్నారని తెలిపారు. "ఓట్ల దొంగతనంపై మేం నాలుగు రోజులుగా చేస్తున్న ఆందోళనల గురించి రాష్ట్రపతికి వివరించాం. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చేసిన తీవ్రమైన తప్పిదాన్ని, ఎన్నికల కమిషన్ పనితీరుపై మా ఆందోళనలను తెలియజేశాం. ఈవీఎంలను పక్కనపెట్టి, బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహించాలని మేం డిమాండ్ చేశాం" అని ఖర్గే వివరించారు. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ.. "మేం వినతిపత్రం ఇచ్చాం. దీనిపై విచారణ జరుపుతానని, వివరాలు పరిశీలిస్తానని, ఆధారాలు కావాలని ఆమె చెప్పడాన్ని మేం సానుకూల దృక్పథంతో చూస్తున్నాం. దేశ ప్రజలు ఆందోళనగా ఉన్నారు, రాజ్యాంగ పరిరక్షకురాలిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆమెను కోరాం" అని అన్నారు. ఈ ప్రతినిధి బృందంలో జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఎన్సీపీ-ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే, సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రాజీవ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు. గత కొద్ది రోజులుగా ఎన్నికల కమిషన్, ఓటర్ల జాబితా సవరణ తీరుపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

## పాక్ ప్రభుత్వాన్ని 'ఫామ్ 47 సర్కార్' అన్న భారత్ అసలు దాని అర్థం ఏంటి?



మొదటిపేజీ తరువాయి – పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వంపై ఐక్యరాజ్యసమితి వేదికగా భారత్ తీవ్ర విమర్శలు చేసింది. ఆ ప్రభుత్వాన్ని 'ఫామ్ 47 సర్కార్'గా అభివర్ణించింది. ఉగ్రవాదాన్ని అరికట్టడంపై దృష్టి పెట్టకుండా తప్పుడు ప్రచారానికి పాకిస్థాన్ ప్రాధాన్యం ఇస్తోందని భారత దౌత్యవేత్త రఘు పూరి ఆరోపించారు. గతంలో పాకిస్థాన్ పెంచి పోషించిన ఉగ్రవాద సంస్థలే ఇప్పుడు ఆ దేశానికి సమస్యగా మారాయని వ్యాఖ్యానించారు. అయితే, ఈ విమర్శ వెనుక ఉన్న 'ఫామ్ 47' వివాదం ఏంటి? 2024లో పాకిస్థాన్‌లో జరిగిన ఎన్నికల నుంచి ఈ పదం ఎక్కువగా వినిపిస్తోంది. ఆ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన 'పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్' (పీటీఐ) పార్టీ ఆరోపించింది. ఎన్నికల ఫలితాలను మార్చి షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించింది. ఈ ఆరోపణలను పాక్ ప్రభుత్వం ఎలా చూస్తోందనే అంశం వేరైనా, ఎన్నికల ఫలితాల లెక్కల్లో తేడాలున్నాయన్నది అప్పటి వివాదంలో ప్రధాన అంశం. పాకిస్థాన్ ఎన్నికల్లో 'ఫామ్ 45' అనేది ప్రతి పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓట్ల వివరాలను చూపించే పత్రం. ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయన్న సమాచారం ఇందులో ఉంటుంది. 'ఫామ్ 47' మాత్రం నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల ఫలితాలను కలిపి రూపొందించే తాత్కాలిక సమగ్ర ఫలితాల పత్రం. అంటే 'ఫామ్ 45' పోలింగ్ కేంద్రం స్థాయిలో, 'ఫామ్ 47' నియోజకవర్గం స్థాయిలో ఫలితాలను చూపిస్తాయి. 2024 ఎన్నికల్లో పలు నియోజకవర్గాల్లో 'ఫామ్ 45'లో ఉన్న ఓట్ల వివరాలు, 'ఫామ్ 47'లో నమోదైన లెక్కలతో సరిపోలలేదని పీటీఐ ఆరోపించింది. తమ మద్దతుతో పోటీ చేసిన స్వతంత్ర అభ్యర్థులు పోలింగ్ కేంద్రాల లెక్కల ప్రకారం గెలిచినా, తుది ఫలితాల్లో ఓడిపోయినట్లు చూపించారని పేర్కొంది. ఆ ఎన్నికల్లో ఇమ్రాన్ ఖాన్ పార్టీ మద్దతున్న స్వతంత్ర అభ్యర్థులు అత్యధికంగా 101 స్థానాలు గెలుచుకున్నారు. అయినప్పటికీ పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్) ఇతర పార్టీలతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కామన్వెల్త్ ఎన్నికల పరిశీలకుల నివేదికలోనూ కొన్ని 'ఫామ్ 47' పత్రాల్లో మార్పులు జరిగి ఉండొచ్చని పేర్కొన్నారు. దీంతో షరీఫ్ ప్రభుత్వాన్ని విమర్శించేందుకు పీటీఐ 'ఫామ్ 47 సర్కార్' అనే పదాన్ని వాడుతోంది. ఎన్నికల్లో అక్రమాల ద్వారా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వమని ఆరోపించడమే ఈ పదం వెనుక ఉద్దేశం. ఐరాస వేదికగా భారత్ ఈ పదాన్ని ప్రస్తావించడంతో పాకిస్థాన్ ఎన్నికల విశ్వసనీయతపై ఉన్న వివాదం మరోసారి అంతర్జాతీయంగా చర్చకు వచ్చింది.



## ఎల్‌నినో ప్రభావంపై సీఎం సమీక్ష

ఈ సమావేశంలో చర్చించనున్నారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, విద్యుత్ డిమాండ్ పెరుగుదల వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదైనట్లు సమాచారం. దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులకు అండగా నిలిచేందుకు అవసరమైన చర్యలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. కరువు మండలాల ప్రకటనతోపాటు ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రాన్ని కోరింది. రాష్ట్రానికి రూ.20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. వర్షాభావ ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయక చర్యలు, మంత్రివర్గ ఉపసంఘం రూపొందించిన కార్యాచరణ, అఖిలపక్ష సమావేశం నిర్వహణపై కూడా చర్చించే అవకాశముంది. రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని రైతులకు ఉపశమనం కలిగించే చర్యలపై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోనున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పెండ్యాల సర్పంచ్ జైతారం జగన్ మోహన్ రెడ్డి..



**మహేశ్వరం, అక్టోబర్,9 పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** ఉచిత వైద్య శిబి రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెండ్యాల గ్రామ సర్పంచ్ జైతారం జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పెండ్యాల గ్రామంలో మెడికోవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరమని అన్నారు. ప్రతి నెలకు ఒకసారి మెడికోవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని పెండ్యాల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బిపి, షుగర్ ఇతర దీర్ఘకాలిక వ్యాధులపై పరీక్షలు నిర్వహించి ఒక నెల రోజుల పాటు ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. 1 80 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎక్సలెంట్ పాఠశాలలో ఉత్సాహంగా బతుకమ్మ, దసరా వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ– పినపాక నియోజకవర్గ ప్రతినిధి–వల్లెపోగు రాము)అశ్వాపురం, అక్టోబర్ 2026:** అశ్వాపురం మండలంలోని ప్రముఖ విద్యాసంస్థ అయిన ఎక్సలెంట్ ఈఎం పాఠశాలలో బతుకమ్మ మరియు దసరా పండగ వేడుకలను అత్యంత ఘనంగా, సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. పాఠశాల ప్రాంగణం అంతా బతుకమ్మ పూలు, రంగురంగుల రంగవల్లులతో పండుగ శోభను సంతరించుకుంది. విద్యార్థినులు అందమైన సాంప్రదాయ దుస్తులలో ముస్తాబై పూలతో బతుకమ్మలను ఎంతో అందంగా తీర్చిదిద్దారు. పాఠశాల ప్రిన్సిపాల్ లెనిన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రకృతిని, ఆడపడుచులను గౌరవించే గొప్ప సంప్రదాయం అని కొనియాడారు. అలాగే దసరా పండగ చెడుపై మంచి సాధించిన విజయానికి మరియు ధర్మ స్థాపనకు ప్రతీక అని తెలిపారు. చెడును తొలగించి, విద్యార్థులు మంచి నైతిక విలువలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి ఉత్సాహంగా బతుకమ్మ పాటలకు చప్పట్లు కొడుతూ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ ఆడాడు. సంప్రదాయ కోలాట ప్రదర్శనలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల ద్వారా పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనం తెలియజేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు విద్యార్థులకు ఎంతో ఉల్లాసాన్ని, ఆనందాన్ని అందించాయి.

## లయోలా విద్యాసంస్థలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల సందడి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (పోరు తెలంగాణ న్యూస్:) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను కామారెడ్డి జిల్లా కేంద్రంలో లయోలా విద్యాసంస్థలో యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. నేటి తరానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేయాలనే లక్ష్యంతో ఈ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను స్వయంగా పేర్చారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం బతుకమ్మ సంబరాలతో సందడిగా మారింది. వేడుకలను విజయవంతం చేసిన విద్యార్థులు, శ్రేయోభిలాషులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. బతుకమ్మ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, లయోలా విద్యార్థులు విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయోలా విద్యాసంస్థల డైరెక్టర్లు వీబీ చారి, మహమ్మద్ ఫహీముద్దీన్,బీఎం శ్రీనివాస్, కృష్ణమూర్తి, ఆర్. సుజాత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మొండికుంట ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ మర్రి సంధ్య



**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ–పినపాక నియోజకవర్గ ప్రతినిధి)అశ్వాపురం: అక్టోబర్ 9 :–** మండలంలోని మొండికుంట గ్రామ ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను పేర్చి సంబరాలు జరుపుకున్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బతుకమ్మ పండుగ వైభవాన్ని చాటుతూ, మహిళలు ఐకమత్యంతో వేడుకల్లో పాల్గొని ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకోవాలన్నారు.

## ఈనెల 12 నుండి ఇసుక మాఫియాపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశలవారి ఆందోళన కార్యక్రమాలకు పిలుపు భద్రాద్రి జిల్లా మాజీ అధ్యక్షులు కాంతారావు

**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం (ప్రతినిధి-వల్లెపోగు రాము) మణుగూరు అక్టోబర్ 9:–** మిత్రులారా నమస్తే అడ్డదిడ్డంగా అధిక లోడ్ వేసుకొని, అంతు పంతులేని స్పీడ్ తో నడిపిస్తున్న ఇసుక లారీల వలన రహదారులు అన్ని కనీవినీ ఎరుగని.. ఎన్నడూ చూడని స్థాయిలో రహదారులు పాడైనా దెబ్బతిన్నా.. ఎన్ని లారీల ప్రమాదాలలో ఎంతమంది అమాయక ప్రజలు చనిపోయినా.. వృద్ధాప్యంలో చేతికి అందిన కొడుకులు ప్రమాదాలు జరిగి అంగవైకల్యులుగా.. విగతజీవులుగా మిగిలినా కానీ.. ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వ పెద్దలు సీఎం రేవంత్ రెడ్డి, భద్రాద్రి జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టీ విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, ములుగు మంత్రి సీతక్క దండుపాలెం బ్యాచ్ లా గోదావరిని లూటీ చేస్తున్నారు. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఒరిగింది ఒనగూరింది ఏంటి ? ప్రజలు మేధావులు విద్యార్థులు ఉద్యోగులు నిరుద్యోగులు వ్యాపార వర్గాలు ఆలోచించాలని కోరుచున్నాను. దుఃఖం, శోఖం, కడుపుకోత తప్ప ఏమొచ్చింది మనకు. ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి స్వలాభం కోసం వారి బినామీలను పెట్టి కొన్నికోట్ల ఖనిజ సంపద దోచుకొని జేబులు నింపుకుంటున్నారు తప్ప ఐవీఖీ & CSR లాంటి చట్టాలు కఠినంగా ఉన్నా.. ఆ నిధులు ఏమవుచున్నాయి అని రోడ్ల పరిస్థితి మునుపెన్నడూ లేని పరిస్థితని అనేక సందర్భాలలో ప్రశ్నించినా నోరుమెదపని ప్రభుత్వ జిల్లా పెద్దలు. తీరా ఆనిధులు ఏమవుచున్నాయని ఆరా తీస్తే రేవంత్ రెడ్డి మనవడి సంతోషం కోసం ప్రపంచ దిగ్గజం మెస్సి అనే ఫుట్ బాల్ ఆటగాడిని పిలిపించి ఫుట్ బాల్ ఆటకోసం 100 కోట్లు జూ= నిధులను ఖర్చు పెట్టింది ఈ ప్రభుత్వం. యంగ్ ఇండియా స్కూల్స్ పేరుతో మరియు ప్రభుత్వ పెద్దల నియోజకవర్గాలలో పెద్దఎత్తున అభివృద్ధికి మనప్రాంత వందలకోట్ల నిధులను తరలిస్తున్నారు. మనప్రాంత మీూా లు వారి గురువులుగా భావించే పొంగులేటి లాంటి పెట్టుబడిదారులను ప్రశ్నించలేక దద్దమ్మలుగా డమ్మీలుగా సర్పంచులకంటే అధ్వాన్నంగా మిగిలారు దున్నపోతు మీద వర్షం పడ్డ సందంగా ఉన్నారు. అందుకే వీరిని ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలపెట్టే వరకు పోరాటం చేద్దాం పఈ ప్రాంత నాయకులుగా బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా ఈ ప్రభుత్వం పై గొంతెత్తక పోతే పోరాడకపోతే చరిత్ర మనలను కూడా క్షేమించదు మనప్రాంత ప్రజల కోసం పోరాడుదాం పోరాడకపోతే మన ప్రజలకు దుఃఖం వారిప్రాంత ప్రజలకు సంతోషం మిగులుతది. అందుకే దీ=ూ పార్టీ ఆధ్వర్యంలో గోదావరి నదీ ప్రాంత ప్రజల గొంతుకై వారి హక్కులకై నిధుల తరలింపు ఆపాలని ఈ ప్రాంత అభివృద్ధికి మైనింగ్ నిధులను ఈ ప్రాంతానికే కేటాయించాలని ప్రజాపోరాటానికి దశలవారీ ఆందోళన కార్యక్రమానికి పిలునిస్తున్నాను. (నియోజకవర్గ స్థాయి కార్యక్రమంలో చిన్నమార్పు గమనించండి. పినపాకనియోజక వర్గ స్థాయి కార్యక్రమం మణుగూరు లో నిర్వహిస్తారు. భద్రాచలం నియోజకవర్గ స్థాయి రెండు చోట్ల నిర్వహిస్తారు దుమ్ముగూడెం చర్ల మండలాలు కలిపి భద్రాచలం కేంద్రంలో వెంకటాపురం వాజేడు మండలాలు కలిపి వెంకటాపురం కేంద్రంలో కార్యక్రమం నిర్వహిస్తారు). జిల్లా వ్యాప్తంగా ఉన్న దీ=ూ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సమయానికి హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయవలసినదిగా విజ్ఞప్తి.



**కార్యక్రమాల వివరాలు :–**

1. తేదీ.12.10.2026 న ఇసుక క్వారీల వద్ద రాస్తారోకో ధర్నాలు – పరిశీలన.
2. తేదీ 17.10.2026 న అన్ని గ్రామపంచాయితీ ఆఫీసుల ముందు ధర్నా.
3. తేదీ 22.10.2026 న అన్ని మండలాల ప్రధాన రహదారి కూడళ్ళ వద్ద రాస్తారోకో ఛ ధర్నా.
4. తేదీ 30.10.2026 న అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ధర్నా ఛ రాస్తారోకో
5. తేదీ 05.11.2026 న కలెక్టరేట్ ముట్టడి ఛ ధర్నా.

రేగా కాంతారావు పినపాక మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు భద్రాద్రి జిల్లా 9000003145.

## రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక:ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్





**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ (ప్రతినిధి-వల్లెపోగు రాము) అశ్వాపురం అక్టోబర్ 9 :–** మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో మహిళా ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. దీంతో పాఠశాల ఆవరణలో పండుగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, పాటలు పాడుతూ జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ప్రకృతిలో లభించే పూలను పూజించడం ద్వారా ప్రకృతి పరిరక్షణ ప్రాముఖ్యతను ఈ పండుగ చాటిచెబుతుందని వివరించారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలతో సందడి చేశారు. సంప్రదాయ పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## "అక్షర పాఠశాలలో బతుకమ్మ వేడుకలు"



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9. (పోరు తెలంగాణ న్యూస్ :** అక్షర ఉన్నత పాఠశాల కామారెడ్డి నందు ముందస్తు బతుకమ్మ వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి రంగు రంగుల పువ్వులతో బతుకమ్మను మరియు గౌరమ్మ ను అందంగా అలంకరించి వాటి చుట్టూ విద్యార్థులు తిరుగుతూ పాటలు పాడుతుంటే చూపరులను ఎంతో ఆకట్టుకుంది . పాఠశాల డైరెక్టర్ సంగీతా రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతని విధ్యార్థులకు వివరించారు. అక్షర పాఠశాల నుండి ముందుగా విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో బాలామృతం పంపిణీ

సర్పంచ్ పిట్టల రవికుమార్ ఆధ్వర్యంలో



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో చిన్న పిల్లలకి బాలామృతం ఎగ్స్ పంపిణీ చేసిన సర్పంచ్ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికా ఆహారం అందించాలని అన్నారు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమూల్య అంగన్వాడీ టీచర్ మౌనిక పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల మండలంలోని కోమిర గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీ–సర్వే ప్రక్రియను పెద్దపల్లి ఆర్‌డీఓ శుక్రవారం నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని మొత్తం 1,885 ఎకరాల భూమికి గాను, ఇప్పటివరకు 380 ఎకరాల్లో రీ–సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. సర్వే పనులను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఆర్‌డీఓ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ షఫీ, జీపీఓ సరిత, సర్వేయర్లు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి కుర్చీల వితరణ



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రం లో చదువుతున్న వేదాన్ష్ పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా తల్లిదండ్రులు మేకల రజిని సతీష్ చేతుల మీదుగా అంగన్వాడి కేంద్రానికి 10 కుర్చీలు వితరణగా అందించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్, వార్డు సభ్యులు దూలం సదానందం, గొర్ల శ్రీనివాస్ , అంగనవాడి టీచర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## పిత్రు అమావాస్య పూర్వీకులకు తర్పణాలు!

పితృదేవతల స్మరణలో భక్తిశ్రద్ధలతో పితృకర్మలు




**పోరు తెలంగాణ నెక్కొండ అక్టోబర్ 9 :** పూర్వీకులను స్మరించుకుంటూ పిత్రు అమావాస్య రోజున భక్తిశ్రద్ధలతో పిత్రు తర్పణాలు, పితృకర్మలు నిర్వహించడం హిందూ సంప్రదాయంలో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. తరతరాలుగా వస్తున్న ఆచారాల ప్రకారం ఈ రోజున పితృదేవతలకు తర్పణాలు సమర్పించి, వారి ఆత్మశాంతిని కోరుకుంటారు. పిత్రు అమావాస్య నాడు నిష్టతో పూజలు నిర్వహిస్తే పితృదోషాలు తొలగి, కుటుంబంలో సుఖసంతోషాలు కలుగుతాయని ప్రజల్లో విశ్వాసం ఉంది. పూర్వీకుల పట్ల కృతజ్ఞతను చాటుతూ వారి జ్ఞాపకాలను స్మరించుకునే ఈ ఆచారం కుటుంబ బంధాలకు, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తోంది.

## వేంపల్లి గ్రామంలో బతుకమ్మ ఏర్పాట్లకై చెరువు,రహదారి పరిశీలన



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ముప్కాల్ మండలంలోని వేంపల్లి గ్రామంలో సర్పంచ్ మహేష్ యాదవ్ పంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామ చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బతుకమ్మ వేడుకలను దృష్టిలో పెట్టుకుని శుక్రవారం రోజు ఉదయం ఊర చెరువు వద్ద చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించి, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వీలుగా చెరువు వద్ద పూడికతీత పనులు, రోడ్డు మార్గం, విద్యుత్ సౌకర్యాల పట్ల చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ జగదీష్ యాదవ్, పంచాయతీ సిబ్బంది కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా, అక్టోబర్ 9 :** భీమారం మండల కేంద్రం లోని అర్కపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో పాటలు పాడుతూ సందడి చేశారు. విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసేందుకే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఉపాధ్యాయురాలు దర్పల్లి స్వరూప తెలిపారు.

# రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో సత్తా చాటాలి

## ఆర్చరీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల్ గౌడ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9(పోరు తెలంగాణ న్యూస్:)** : రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో సత్తా చాటాలని కామారెడ్డి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల తిరుమల్ గౌడ్ అన్నారు. నిజామాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సీనియర్ ఆర్చరీ పోటీల్లో దోమకొండకు చెందిన పది మంది క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా వారిని ఆయన శుక్రవారం అభినందించారు. ఇండియన్ రౌండ్ విభాగంలోలి పురుషుల కేటగిరీలో ఎం. శ్రీధర్ కాంస్య పతకం సాధించగా, ఎస్.కె. రెహాన్ నాలుగో స్థానంలో నిలిచారు. బాలికల విభాగంలో ఎన్. ప్రీతి కాంస్య పతకం సాధించారు. జె. స్రిజ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రికర్వ్ రౌండ్ విభాగంలోలి పురుషుల కేటగిరీలో ఎం. అనుదీప్ బంగారు పతకం, ఎ. నవీన్ కాంస్య పతకం సాధించారు. ఎస్. స్నేహిత్ నాలుగో స్థానంలో నిలిచారు. మహిళల విభాగంలో కె. సింధూజ బంగారు పతకం, బి. నిఖిత రజత పతకం, బి. ఇందు కాంస్య పతకం సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను కామారెడ్డి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ కామినేని, కార్యదర్శి మోహన్ రెడ్డి, కోచ్ ప్రతాప్ దాస్ సైతం అభినందించారు. క్రీడాకారుల విజయాలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధం**

జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు లి2026 అక్టోబర్ 11న హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లోలి పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా రాణించి దోమకొండకు, కామారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోచ్ ప్రతాప్ దాస్ ఆశాభావం వ్యక్తం చేశారు.



# కార్మికుడి చెమటకు విలువేది కాంట్రాక్టర్‌కే కాసుల పంట!

**కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల దోపిడీకి చరమగీతం పాడాలి**

**సమాన పనికి సమాన వేతనం.. ఉద్యోగ భద్రత కల్పించాలి: బ్రదర్ షఫీ, గజేందర్ దాస్**




**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 09(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** పరిశ్రమలకు తమ శ్రమతో వెలుగులద్దుతున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీవితాల్లో మాత్రం చీకట్లు తొలగడం లేదని ఏకం భారత్ పార్టీ వరంగల్––ఖమ్మం––నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బ్రదర్ షఫీ, పార్టీ నాయకుడు గజేందర్ దాస్ ఆవేదన వ్యక్తం చేశారు. పాల్వంచ, కొత్తగూడెం పారిశ్రామిక ప్రాంతాల్లో కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పాలకులు, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం పాల్వంచ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

**సమాన పని చేస్తున్నా.. వేతనాల్లో వివక్ష ఎందుకు?**

కేటీపీఎస్, సింగరేణి సంస్థలు, ఇతర ప్రభుత్వ విభాగాల్లో కాంట్రాక్ట్ కార్మికులు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ, వేతనాలు, ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాల విషయంలో తీవ్ర వివక్ష ఎదుర్కొంటున్నారని బ్రదర్ షఫీ పేర్కొన్నారు. ప్రాణాలకు తెగించి ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న కార్మికులకు న్యాయమైన వేతనాలు అందించడం ప్రభుత్వాల బాధ్యతని స్పష్టం చేశారు. సమాన పనికి సమాన వేతనం అనే న్యాయమైన సూత్రాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**కార్మికుడి కష్టానికి ఫలితం ఎక్కడ?**

కార్మికులు కష్టపడి పనిచేస్తుంటే, మధ్యవర్తి కాంట్రాక్టర్లు లాభాలు పొందుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని నాయకులు పేర్కొన్నారు. కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ ప్రయోజనాల విషయంలో పారదర్శకత ఉండాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఏజెన్సీలపై ఆధారపడే విధానానికి బదులుగా కార్పొరేషన్ లేదా నేరుగా వేతనాలు చెల్లించే విధానాన్ని పరిశీలించాలని కోరారు. ప్రతి నెలా ఒకటో తేదీన కార్మికుల ఖాతాల్లో జీతాలు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**పదేళ్లుగా పనిచేస్తున్నా భరోసా లేదా?**

ఏళ్ల తరబడి సంస్థలకు సేవలందిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఇంజనీర్లు, టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది ఉద్యోగ భద్రత లేకుండా పనిచేయడం ఆందోళనకరమని బ్రదర్ షఫీ అన్నారు. రాజకీయ అవసరాలకు కార్మికుల సేవలను వినియోగించుకుని, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించకపోవడం అన్యాయమని విమర్శించారు. దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగ భద్రత, రెగ్యులరైజేషన్ అంశాలను చట్టసభల్లో బలంగా లేవనెత్తుతామని తెలిపారు.

**పారిశ్రామిక ప్రాంతంలో ఆరోగ్య రక్షణ ఏదీ?**

పాల్వంచ పారిశ్రామిక ప్రాంతంలో కాలుష్య ప్రభావాలపై ఆందోళన వ్యక్తం చేసిన నాయకులు, కేటీపీఎస్ సహా పరిశ్రమల్లో ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు సమగ్ర ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు. పారిశ్రామిక కాలుష్యంతో ప్రజలు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని సూచించారు. కార్మికులకు అవసరమైన రక్షణ పరికరాలు, భద్రతా ప్రమాణాలు, వైద్య సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు.

**కార్మికుల పక్షాన శాసనమండలిలో పోరాటం**

ఈ సందర్భంగా గజేందర్ దాస్ మాట్లాడుతూ, పాల్వంచ పారిశ్రామికంగా ఎంతో ప్రాధాన్యం కలిగిన ప్రాంతమైనప్పటికీ, ఇక్కడ పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా కార్మికుల బతుకులు మారడం లేదని విమర్శించారు. విద్యావంతులైన ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలను శాసనమండలిలో బలంగా ప్రశ్నించి, వారి హక్కుల సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు పార్టీలకు అతీతంగా తమ హక్కుల కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి**

పాల్వంచ ప్రాంతంలోని అర్హులైన పట్టభద్రులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ సమస్యలను చట్టసభల్లో వినిపించేందుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని బ్రదర్ షఫీ, గజేందర్ దాస్ విజ్ఞప్తి చేశారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, న్యాయమైన వేతనాల సాధన కోసం ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని కోరారు.

# కోతులకు కూడు గూడు కల్పించాలి!

**కోతులను దత్తత తీసుకొని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**సింగరేణి జీఎంకు మాల మహానాడు వినతి..**

**స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన: జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్**



**కొత్తగూడెం ఆర్సీ, అక్టోబర్ 09(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** అడవులు అంతరించిపోవడం.. ఆహారం, ఆవాసం కరువవడంతో జనావాసాల్లోకి వస్తున్న కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ డిమాండ్ చేశారు. కోతులను పట్టుకొని ఇతర ప్రాంతాల్లో వదిలేయడం తాత్కాలిక చర్య మాత్రమేనని, వాటికి ఆహారం, ఆవాసం కల్పించి తిరిగి అడవుల్లో జీవించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్ వెంకటరమణను కలిసి వినతిపత్రం అందజేశారు.

**మహిళలు, పిల్లలు, వృద్ధులపై కోతుల దాడులు**

ఈ సందర్భంగా పూల రవీందర్ మాట్లాడుతూ.. కొత్తగూడెం సింగరేణి ఏరియా పరిధిలో గత కొంతకాలంగా కోతుల బెడద తీవ్రరూపం దాల్చిందన్నారు. ఇళ్లల్లోకి చొరబడటం, ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, మహిళలు, పిల్లలు, వృద్ధులపై దాడులకు దిగడం వంటి ఘటనలతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యజీవితంలో ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.

**అడవుల నరికివేతతోనే ఆవాసం, ఆహారం కరువు!**

అభివృద్ధి పనుల పేరుతో సింగరేణి, అటవీ, రైల్వే, సోలార్ ప్లాంట్లకు సంబంధించిన కార్యకలాపాల వల్ల అడవులు తగ్గిపోవడం కోతుల సమస్యకు ప్రధాన కారణాల్లో ఒకటని పూల రవీందర్ అభిప్రాయపడ్డారు. అడవుల్లో లభించే పండ్లు, కాయలు, ఇతర సహజ ఆహార వనరులు తగ్గిపోవడంతో కోతులు జనావాసాల వైపు వస్తున్నాయని వివరించారు. అడవులను కోల్పోయిన మూగజీవాలకు ఆహారం, ఆవాసం కల్పించాల్సిన బాధ్యత సంబంధిత సంస్థలపై కూడా ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు వన్యప్రాణుల మనుగడకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

**సింగరేణి కోతులను దత్తత తీసుకోవాలి!**

కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు సింగరేణి సంస్థ ముందుకొచ్చి వాటిని దత్తత తీసుకోవాలని పూల రవీందర్ డిమాండ్ చేశారు. అడవులను పునరుద్ధరిస్తున్న ప్రాంతాల్లో నిపుణుల సలహాతో కోతులకు అనువైన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ నిర్ణీత సమయాల్లో ఆహారం అందించే ఏర్పాట్లు చేయడంతోపాటు, కోతులు తిరిగి సహజ ఆవాసాల్లో జీవించేలా ప్రణాళిక రూపొందించాలని కోరారు.స్థానికంగా వృథా అవుతున్న పండ్లు, కాయగూరలను సేకరించి వినియోగించుకునే అవకాశాలను పరిశీలించాలని, అయితే ఆహారం అందించే విధానం వన్యప్రాణుల నిపుణులు, అటవీశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. అడవుల్లో సహజ ఆహార వనరులు పునరుద్ధరించే వరకు తగిన సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

**తాత్కాలిక చర్యలు కాదు.. శాశ్వత పరిష్కారం కావాలి!**

కోతులను పట్టుకొని మరోచోట వదిలేయడం వల్ల సమస్య పూర్తిగా పరిష్కారం కావడం లేదని పూల రవీందర్ అన్నారు. కోతులకు ఆహారం, ఆవాసం కల్పించడం, అడవులను పునరుద్ధరించడం, ప్రజలకు రక్షణ కల్పించడం వంటి అంశాలను సమన్వయంతో అమలు చేయాలని సూచించారు. ఈ సమస్యపై నిర్లక్ష్యం వహిస్తే ప్రజలకు, వన్యప్రాణులకు రెండింటికీ నష్టం జరుగుతుందని హెచ్చరించారు.

**స్పందించకుంటే ఉద్యమం ఉధృతం!**

కొత్తగూడెం సింగరేణి ప్రాంతంలో కోతుల సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని పూల రవీందర్ డిమాండ్ చేశారు. సమస్యపై నిర్లక్ష్యం కొనసాగితే మహిళలు, పిల్లలు, కోతుల బాధితులు, జంతు ప్రేమికులు, కుల సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన ఏరియా జీఎం సీహెచ్ వెంకటరమణ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పూల రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధన్‌బాద్ సర్పంచ్ గుగులోతు జ్యోతి, ఉపసర్పంచ్ భూక్య ప్రేమ్ కుమార్, మాజీ సర్పంచ్ బానోతు రాందాస్, సరేళ్ల ఆనందరావు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, సింగరేణి కార్మికుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలుకు కృషి

**ఏళ్లు గడుస్తున్నా ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాల కల్పించకపోవడం సిగ్గుచేటు.**

**కార్మికులకు నష్టం కలిగించే జీవో 51 రద్దుకు అసెంబ్లీలో ప్రస్తావిస్తా.**

**కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం సమిష్టిగా పోరాడాలి.**

**ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక కోటా కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తా.**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.**






**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 09(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** గ్రామ పంచాయతీల్లో నిరంతరం సేవలందిస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. పాల్వంచ పట్టణంలోని సీఆర్ భవన్‌లో శుక్రవారం ఏఐటీయూసీ అనుబంధ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ పాల్వంచ మండల స్థాయి మహాసభ జరిగింది. ఈ మహాసభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, అలాగే జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు. కార్మికులకు నష్టం కలిగించే జీవో నంబర్ 51 (మల్టీపర్పస్ విధానం) రద్దు అంశంపై అసెంబ్లీలో గళమెత్తుతానని చెప్పారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడం, ఉద్యోగ భద్రతతో పాటు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ భరోసా, యూనిఫాంలు, శానిటైజర్ కిట్లు అందించేలా సంబంధిత శాఖ మంత్రి, ఉన్నతాధికారులతో చర్చిస్తానని తెలిపారు. సొంత ఇల్లు లేని అర్హులైన పంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు ప్రత్యేక కేటాయింపు జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని ఆయన స్పష్టం చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు తనవంతుగా పూర్తిస్థాయిలో ప్రయత్నిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్, బికేయంయు జిల్లా అధ్యక్షులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఎఐటియుసి జిల్లా నాయకులు యూసుఫ్, అన్నారపు వెంకటేశ్వర్లు నిమ్మల రాంబాబు ఇట్టి వెంకట్రావు, యూనియన్ నాయకులు లంబా నాయక్, బాలకృష్ణ, శ్రీనివాస్, రామకృష్ణ, శ్రీను, లెనిన్, మమత, వినయ్, రామనాథం, రవి, దుర్గా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆదేశం వాటర్ మాన్ చొరవ పనికర లో స్వచ్ఛ జలాలు

**పండుగ వేళ ప్రజారోగ్యానికి పెద్దపీట – వాటర్ ట్యాంకులోకి దిగిన వాటర్ మాన్**



**పోరు తెలంగాణ నెక్కొండ, అక్టోబర్ 9 :** పండుగ పూట ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలన్న సంకల్పంతో పనికర గ్రామపంచాయతీ అధికారులు ముందడుగు వేశారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామంలో సర్పంచ్ కోలా లక్ష్మణ్ ఆదేశాల మేరకు గ్రామ వాటర్ ట్యాంకును పూర్తిగా ఖాళీ చేసి, శుభ్రపరిచి, బ్లీచింగ్ పౌడర్‌తో శుద్ధి చేశారు. ఈ శుభ్రతా కార్యక్రమంలో వాటర్ మాన్ కాశబోయిన కృష్ణమూర్తి స్వయంగా ట్యాంకులోకి దిగి పాచి, మట్టిని తొలగించి శుభ్రం చేశారు. పండుగ సమయంలో నీటి వినియోగం పెరుగుతుందని, ఈ సమయంలోనే పరిశుభ్రత అవసరమని ఆయన చూపిన చొరవ పట్ల గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజారోగ్యమే ప్రథమం అనే నినాదంతో పనిచేసిన పంచాయతీ సిబ్బందికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# జడ్పీహెచ్ఎస్ బాల్కొండలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన వేడుకలు**




**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్)** : బాల్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతిలో సహజంగా లభించే గునుగు, తంగేడు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలను సేకరించి, అందమైన బతుకమ్మలను రూపొందించారు. సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన విద్యార్థినులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ జానపద గీతాలు ఆలపిస్తూ, చప్పట్లతో ఆడిన ఆటపాటలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇటువంటి పండుగల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించడంతో పాటు ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ స్పృహ, సామాజిక ఐక్యత వంటి విలువలు అలవడతాయని తెలిపారు. పూలతో ప్రకృతిని పూజించే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించి, మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్, సీనియర్ ఉపాధ్యాయులు ఏం ప్రశాంత్ కుమార్ , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ లత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు. పాఠశాల ప్రాంగణమంతా రంగురంగుల బతుకమ్మలు, జానపద గీతాలు, విద్యార్థుల ఆనందోత్సాహాలతో పండుగ శోభను సంతరించుకుంది.

# నాగంపేట్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** వాముప్కాల్ మండలంలోని నాగంపేట్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. పలు రకాల పూలతో బతుకమ్మలను నేర్చారు. పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. అలాగే ప్రతి సంవత్సరం లాగే విద్యార్థులకు బతుకమ్మ పండుగ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిప్రి గ్రామంలో కల్వర్టు మరమ్మత్తు పనులు చేపట్టిన సర్పంచ్



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్)** : భీమ్గల్ మండలంలోని పిప్రి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న కల్వర్టుల మరమ్మత్తు పనులు సర్పంచ్ అరిగెల జనార్ధన్ చేపట్టారు. ఊరు అభివృద్ధి ధ్యేయంగా, ఊరిలో కుంటుపడి ఉన్న పనులను వేగవంతం చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎస్సీ వాడలో, బైపాస్ వద్ద విలేజ్ సెంటర్లో గత 80 సంవత్సరాల నుంచి మరమ్మత్తులో ఉన్న కల్వర్టుల మరమ్మత్తు పనులు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు రాజేశ్వర్, శ్రీనివాస్, సుదర్శన్ గౌడ్, ఉప సర్పంచ్ బతాని జేమ్స్, పార్టీ ప్రెసిడెంట్, మాజీ ఎంపిటిసి సరిత, గంగ స్వామి, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భీమారంలో బతుకమ్మ ఆడే స్థలాలను చదును చేయించిన సర్పంచ్



**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా, అక్టోబర్ 9 :** భీమారం మండల కేంద్రంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బతుకమ్మ ఆడే స్థలాలను సర్పంచ్ పుష్కమల్ల విజయలక్ష్మి పున్నం చంద్ చదును చేసి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలకు ఇబ్బంది కలగకుండా ట్రాక్టర్ తో చదును చేస్తున్నామని తెలిపారు. దుర్గామాత మండపాల దగ్గర అవసరమైతే లైటింగ్ ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# “ఆర్.ఆర్ స్కూల్లో ఘనంగా అంబరానంటిన బతుకమ్మ సంబరాలు..”



**కామారెడ్డి జిల్లాప్రతి నిధి: అక్టోబర్ 9.(పోరు తెలంగాణ న్యూస్) :** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలకేంద్రంలో ఆర్ ఆర్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు వేడుకలనువి ద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి రంగు రంగుల పువ్వులతో బతుకమ్మను మరియు గౌరమ్మ ను అందంగా అలంకరించి ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. పాఠశాల ప్రాంగణం అంతా బతుకమ్మ పూలు, రంగురంగుల రంగవల్లులతో పండుగ శోభను సంతరించుకుంది. విద్యార్థినులు అందమైన సాంప్రదాయ దుస్తులలో ముస్తాబై పూలతో బతుకమ్మలను ఎంతో అందంగా తీర్చిదిద్దారు. పాఠశాల ప్రిన్సిపాల్ టీ. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రకృతిని, ఆడపడుచులను గౌరవించే గొప్ప సంప్రదాయం అని కొనియాడారు. అలాగే దసరా పండగ చెడుపై మంచి సాధించిన విజయానికి మరియు ధర్మ స్థాపనకు ప్రతీక అని తెలిపారు. చెడును తొలగించి, విద్యార్థులు మంచి నైతిక విలువలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి ఉత్సాహంగా బతుకమ్మ పాటలకు చప్పట్లు కొడుతూ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ ఆడాడు. సంప్రదాయ కోలాట ప్రదర్శనలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల ద్వారా పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనం తెలియజేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు విద్యార్థులకు ఎంతో ఉల్లాసాన్ని, ఆనందాన్ని అందించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు భద్రాద్రి కొత్తగూడెం బయలుదేరిన కామారెడ్డి జిల్లా బాలికల జట్టు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (పోరు తెలంగాణ న్యూస్:) :** రాష్ట్ర స్థాయి కబడ్డీ ఈనెల 10 నుండి 12 వరకు జరిగే జూనియర్ గర్ల్స్ (అండర్.20) పోటీలకు బయలుదేరిన కామారెడ్డి బాలికల జిల్లా జట్టు కామారెడ్డి డిస్ట్రిక్ట్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ బాణాల భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజు ట్రెజరర్ . శ్రీనివాస్ రెడ్డి , ఆర్గనైజింగ్ సెక్రటరీ . నగేష్, జాయింట్ సెక్రటరీ పి .జగదీశ్వర్ ఈ సి మెంబర్ ప్రభు మరియు బాలికల జట్టుకు స్పోర్ట్స్ డ్రెస్సులను లింగంపల్లి గ్రామ సర్పంచ్ రమేష్ మరియు రవాణా ఖర్చులను కబడ్డీ జిల్లా చైర్మన్ గడిల భాస్కర్ రాజు ఇవ్వడం జరిగింది. అందచేశారు.అసోసియేషన్ జిల్లా జట్టుకు బాలికల జట్టుకు కోచ్ గా గోపి, మేనేజర్ గా గణేష్ వ్యవహరిస్తారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన జూనియర్ బాలికల జట్టు కే నికిత (కెప్టెన్), ఉష , సుస్మిత, అంజలి, సంధ్య, సమన్విత, కీర్తన ,లావణ్య వంశిక, రిషిత, ఆరాధ్య,నితీశా, వింధ్యశ్రీ, రుచిక బాణాల భాస్కర్ రెడ్డి అధ్యక్షులు కామారెడ్డి జిల్లా కబడి అసోసియేషన్ 9398571110

# రైస్ మిల్లులో పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ

## పట్టుకున్న అధికారులు



**ఓరు తెలంగాణ, ధర్మారం, అక్టోబర్ 9 :** పెద్దపల్లి జిల్లాలో గత కొంతకాలంగా పిడిఎస్ బియ్యం అక్రమ దందా జోరుగా సాగుతోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తున్న పీడీఎస్ బియ్యం అక్రమార్కుల జేబులు నింపేందుకు ఆసరాగా నిలుస్తుంది. అధికారులు ఎన్నిసార్లు పట్టుకుని కేసులుపెట్టినా అక్రమార్కుల దందాలు మూడు పువ్వులుఆరుకాయలు అనే చందంగా మారింది. ఈ క్రమంలో పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మేడారం గ్రామంలో శుక్రవారం శ్రీలక్ష్మి నరసింహ రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పోలీసులు పౌరసరఫరాల శాఖ అధికారులు సంయుక్తంగా పట్టుకున్నారు. విశ్వాసనియ సమాచారం మేరకు ఎస్ ఐ ఎంబడి శ్రీకాంత్ పోలీసు సిబ్బంది, పౌరసరఫరాల అధికారులు డిప్యూటీ తాసిల్దార్ పోచయ్య, ఫుడ్ ఇన్స్పెక్టర్ వెంకట రాజిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ ను సంయుక్తంగా రైస్ మిల్లు లో తనిఖీలు నిర్వహించి ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్న. రైస్ మిల్లులో నిల్వ ఉంచిన 18 కింటల్లా బియ్యంతో పాటు రీసైక్లింగ్ చేసిన బియ్యాన్ని పరిశీలించి స్వాధీన పరుచుకున్నరు. పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించిన వ్యక్తిని అతనికి సహకరించిన మరో వ్యక్తితో పాటు మిల్లు యజమానిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎంబడి శ్రీకాంత్ తెలిపారు.

# కిష్టాపూర్ లో వరుస కరెంటు కోతలు

## ఎండిపోతున్న పంటలు.. సబ్ స్టేషన్ ముందు ధర్నాకు రైతుల హెచ్చరిక



**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9 :** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో రైతుల కష్టాలు రెట్టింపయ్యాయి. ఒకవైపు ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు లేక భూమిలో తేమ శాతం పూర్తిగా తగ్గిపోగా, మరోవైపు వరుస కరెంటు కోతలతో బోర్ల కింద ఉన్న పొలాలు కూడా ఎండిపోతున్నాయని రైతులు బోరుమంటున్నారు. వర్షాలు లేక ఇప్పటికే పత్తి, వరి పంటలు సడలిపోయి ఎండిపోతున్నాయని, ఉన్న కాస్త ఆశ బోరుబావులపైనే ఉందని, కానీ త్రీఫేస్ కరెంటు రోజులో గంట కూడా రెగ్యులర్ గా ఇవ్వకపోవడంతో బోర్ల కింద పంటలు కూడా ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలీచాలని కరెంటుతో, అప్పుడప్పుడు వచ్చే కరెంటుతో నాలుగైదు ఎకరాలు తడిసే బోరు నీరు ఒకే దొయ్య తడుచుకుంటూ పోతే, వెనుక ఉన్న పొలం ఎండిపోతుందని వాపోతున్నారు. స్థానిక రైతులు లంబు గణపతి, రెడ్డి భోగె కిష్టయ్య,ఎన్ రెడ్డి రమేష్, పోతు గౌరయ్య ఆవేదన వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా పోతు గౌరవయ్య అనే రైతుమాట్లాడుతూ తాను సాగు చేస్తున్న పది ఎకరాల్లో ఇప్పటికే రెండు ఎకరాల పంట ఎండిపోయిందని, కరెంటు కోతలపై అధికారులకు ఫోన్ చేస్తే ఎవరూ స్పందించడం లేదని, లైన్ మెన్ లు మాత్రం “మంచిర్యాల నుండి ఇన్ కమింగ్ పోయింది, ఇప్పుడొస్తది” అంటూ దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు లేక, కరెంటు లేక రెండు వైపులా నష్టపోతున్నామని, వెంటనే లైన్లను సవరించి రెగ్యులర్ గా కరెంటు ఇవ్వకపోతే సబ్ స్టేషన్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని రైతులు హెచ్చరించారు.

# ప్రత్యేక రైలును ఓదెలలో ఆపాలి



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :**దక్షిణ మధ్య రైల్వే వారు బతుకమ్మ దసరా నవరాత్రి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్నందున రైల్వే శాఖ వారు సికింద్రాబాద్ నుండి సిర్పూర్ కాగజ్ నగర్ వరకు ప్రత్యేక రైలు నెంబర్ 07711 ,07712 ను అక్టోబర్ 9 నుండి 25 తేదీ వరకు నడుపుతున్నా ప్రత్యేక రైలును శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం వెలసిన ఓదెల రైల్వే స్టేషన్ లో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రైలును ఆపాలని రైల్వే అధికారులను ఓదెల మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం కోరుతున్నారు.

# ఓటు హక్కు పరిరక్షణపై ఎన్ ఎస్ యు ఐ పోరు

## బస్సు ప్రయాణంలో ప్రజాస్వామ్యంపై చైతన్యం..
## ఓటర్ల జాబితాలపై సమగ్ర విచారణకు డిమాండ్
## “జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి”.. ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్





**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 09(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటు హక్కు పరిరక్షణ కోసం ఎన్ ఎస్ యు ఐ వినూత్న రీతిలో ప్రజల్లోకి వెళ్లింది. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎన్ ఎస్ యు ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం నుంచి పాల్వంచకు బస్సు ప్రయాణం చేపట్టి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**బస్సులోనే ప్రజాస్వామ్య పాఠాలు!**

బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులను కలిసి ఓటు హక్కు ప్రాధాన్యతను, ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరిగాయంటూ వస్తున్న ఆరోపణలను వివరించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఓటు హక్కు పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సాధారణ ప్రయాణాన్ని ప్రజాస్వామ్య పరిరక్షణపై చర్చావేదికగా మలిచి తమ నిరసనను వినూత్నంగా వ్యక్తం చేశారు.

**ఓటర్ల జాబితాలపై సమగ్ర విచారణ జరపాలి**

ఈ సందర్భంగా అజ్మీర సురేష్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు కీలకమని, ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా పనిచేయాలని అన్నారు. ఓటర్ల జాబితాలకు సంబంధించి వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కలిగించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

**“జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి”**

ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై బాధ్యతాయుతమైన సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎన్ ఎస్ యు ఐ నాయకులు నినాదాలు చేశారు. “ఓట్ల దొంగల ఉచ్చు బయటపడింది.. జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలి” అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం నిర్ధారించాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేయాలని నాయకులు కోరారు.

**ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత ముందుండాలి**

ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అజ్మీర సురేష్ నాయక్ తెలిపారు. విద్యార్థులు, యువత ప్రజాస్వామ్య పరిరక్షణలో చురుకుగా పాల్గొనాలని, ఎన్నికల వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చూడటంలో ప్రజల అప్రమత్తత ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఉర్సు శివ, షేక్ నయీమ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు దొంగిలించలేని సంపద “విద్య” మాత్రమే







## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి పి.చంద్రయ్య

**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా,అక్టోబర్ 9, 2026 :** ఎవరు దొంగిలించలేని సంపద “విద్య” మాత్రమేనని, విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి లతో కలిసి సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆకలితో ఉంటే ఉపాధ్యాయులు బోధించే పాఠాలపై ఏకాగ్రత తగ్గుతుందని, పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించేందుకు ఆకలి సమస్య లేకుండా రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యతో ఏదైనా సాధించవచ్చు అని, ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, ఎవరు దొంగిలించలేని సంపద విద్య మాత్రమేనని, విద్య పంచేకొద్దీ పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అల్పాహార పథకాన్ని చేపట్టిందని, బాలికలు రక్తహీనత సమస్యతో బాధపడకుండా అల్పాహారం, మధ్యాహ్న భోజనం లో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తూ నాణ్యమైన విద్యా బోధన అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణను అందిస్తున్నామని, ఉపాధ్యాయులు ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించి మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు అందుబాటులో ఉంచి ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ విద్య సంస్థలలో నాణ్యమైన విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు సబ్జెక్టు లపై అవగాహన కలిగి ఉండాలని, ఇంగ్లీషు భాష పై పట్టు సాధించాలని, చదవడం, రాయడం, మాట్లాడడం నేర్చుకోవాలని తెలిపారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పిస్తుందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యతో పాటు క్రీడారంగం, సామాజిక బాధ్యతతో విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో హియరింగ్ ప్రక్రియ నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ ఓటర్ల నుండి నిబంధనల ప్రకారం ధ్రువపత్రాలు స్వీకరించి పరిశీలించాలని, హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండాలని, అనర్హుల వివరాలు ఎట్టి పరిస్థితులలో జాబితాలో ఉండకూడదని తెలిపారు.

# సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా, జవాబుదారితనంతో అమలు చేయాలి

## రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల





**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా,అక్టోబర్ 9, 2026:** ప్రజలకు, ప్రభుత్వ పాలనకు సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా అందించడంతో పాటు, ప్రభుత్వ శాఖలలో జవాబుదారితనాన్ని పెంపొందించేలా సమాచార హక్కు చట్టం--2005ను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల అన్నారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలు--2026ను పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుభాష్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డి.జి.పి. సి.వి. ఆనంద్, పి.సి.సి.ఎఫ్. వినయ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బెనహర్ మహేష్ దత్, రాష్ట్ర సమాచార కమిషన్ ముఖ్య కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి లతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని అన్ని జిల్లాల సమీకృత కలెక్టరేట్‌లలోని సమావేశ మందిరాల నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజలకు సమాచారం అందించడం ద్వారా ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల పనితీరులో జవాబుదారితనం పెరుగుతాయని తెలిపారు. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులు, పౌర సమాజంపై ఉందని తెలిపారు. చట్టంలోని నిబంధనలను అనుసరిస్తూ, నిర్ణీత గడువులోగా దరఖాస్తులకు సమాధానాలు అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా స్థాయిలోనూ సమాచార హక్కు చట్టంపై అవగాహనను పెంపొందిస్తూ, ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.అనంతరం సమాచార హక్కు చట్టం--2005ను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అమలు చేస్తూ ప్రజలకు చట్టబద్ధంగా అందించవలసిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందిస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ శాఖలలో సమాచార నిర్వహణను మెరుగుపరచడం, ప్రజలకు సమాచారాన్ని సులభంగా అందుబాటులో ఉంచడం, చట్టం పట్ల ప్రజలలో అవగాహన పెంపొందించడంపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర సమాచార కమిషన్ అందిస్తున్న సేవలు, సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించిన అంశాలను వివరించే ‘సమాచార దర్పణం’ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా సమాచార అధికారులు, సహాయ ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీళ్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం సొసైటీ అధ్యక్షుడిగా సయ్యద్ ఆదిల్ అలీ ఏకగ్రీవంగా ఎన్నిక

**మహేశ్వరం అక్టోబర్ 9, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** మహేశ్వరం గ్రామం ముస్లిం సొసైటీ అధ్యక్షుడిగా సయ్యద్ ఆదిల్ అలీ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికను మహేశ్వరం ముస్లిం సొసైటీ నాయకులు శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మహేశ్వరం మండలం మాజీ కో–ఆప్షన్ సభ్యుడు, ముస్లిం సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ ఆదిల్ అలీ మాట్లాడుతూ.. ముస్లింల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తానని తెలిపారు. ఆయన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సొసైటీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 11న పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం..రేగా కాంతారావు

**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ ప్రతినిధి)మణుగూరు అక్టోబర్ 9:-** నమస్కారం మిత్రులారా! గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతతో పాటు, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త మండలాలు, కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటు వంటి కీలక నిర్ణయాలు తీసుకున్న పదేళ్ల ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఎల్లుండి అనగా తేదీ 11.10.2026 (ఆదివారం) ఉదయం 10:00 గంటలకు మణుగూరులోని హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్, మీజ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఒ పినపాకయోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ దిండిగల రాజేందర్, BRS పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరవుతారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియతో పాటు, పార్టీ సంస్థాగత బలోపేతం వంటి ముఖ్య విషయాలు ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుంది.కావున ఈ కార్యక్రమానికి అన్ని మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, గ్రామ అధ్యక్షులు, మాజీ రైతు బంధు కన్వీనర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, ఎదీ+ఖా నాయకులు, దీ=ఖ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, మహిళ నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, రాజ,గా, దీజ, మైనార్టీ అనుబంధ సంఘాల నాయకులు, సోషల్ మీడియా వారియర్లు, కార్యకర్తలు అభిమానులు సకాలంలో తప్పక హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.రేగాకాంతారావు మాజీ ఎమ్మెల్యే, పినపాక నియోజకవర్గం మాజీ బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సర్పంచ్ మునగపాటి నవీన్..



**మహేశ్వరం, అక్టోబర్ 9 పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ తెలిపారు. శుక్రవారం జీమ్స్ హోమియోపతి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ లో భాగంగా మహేశ్వరం లో పలు ప్రాంతాలను శుభ్రపరిచారు. మహేశ్వరం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో శారదమ్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. మన ప్రాంతాలను పరిశుభ్రంగా చూసుకుంటే రోగాల బారిన పడకుండా ఉంటామని తెలిపారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు బిపి, షుగర్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జోరల రమేష్ వార్డు సభ్యులు బేబీ, సునీత, కిష్టమ్మ, సంజీవ, ఎస్ కే ఆజామ్, స్వాతి, శాలిని, పరమేష్, శ్రీశైలం, ఆకుల వీరి బాబు, స్వప్న, రూకేష్, చంద్రమౌళి, డాక్టర్ పరమేష్, స్నేహిత విద్యార్థులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

మండపాల నిర్వాహకులు

పోలీసు మార్గదర్శకాలు పాటించాలి....

ఎస్పీ నితికా పంత్....

**పోరు తెలంగాణ అక్టోబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం ఆసిఫాబాద్ జిల్లా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ కోరారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, మండపాల నిర్వాహకులు పోలీసుల మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. నిర్వాహకులకు ఎస్పీ ఇచ్చిన సూచనలు రాకపోకలకు అంతరాయం కలగకుండా మండపాలు ఏర్పాటు చేయాలి రహదారులు, కాలిబాటలను ఆక్రమించరాదు. భద్రత కోసం ప్రతి మండపం వద్ద సీసీ



కెమెరాలు ఏర్పాటు చేయాలి. విద్యుత్ శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకుని, షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి.ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసే వ్యాఖ్యలు, వివాదాస్పద పాటలు, రెచ్చగొట్టే అంశాలను ప్రసారం చేయరాదు.భద్రత, క్రమశిక్షణ పర్యవేక్షణకు వాలంటీర్లను నియమించి, వారి వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలి.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి.సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని, నిర్ధారణ కాని వార్తలు, సందేశాలు, వీడియోలను ఫార్వర్డ్ చేయవద్దని ఎస్పీ సూచించారు. ప్రజలు సంయమనం పాటిస్తూ ఇతరుల మత విశ్వాసాలను గౌరవించాలన్నారు. అత్యవసర పరిస్థితి ఎదురైనా, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినా వెంటనే డయల్ 112కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## సిర్పూర్ (టి) ఆసుపత్రిలో

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

5 మంది వైద్యులకు ఒక్కరే హాజరు, సమయపాలన పాటించాలని ఆదేశం.



**పోరు తెలంగాణ అక్టోబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం విధుల్లో సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులు, డెలివరీ వార్డులు, మందుల నిల్వలు, రోగ నిర్ధారణ యంత్రం పనితీరు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు.ఆసుపత్రిలో ఐదుగురు వైద్యులు విధుల్లో ఉండాల్సి ఉండగా, ఒక్కరే హాజరైనట్లు గుర్తించిన కలెక్టర్, మిగతావారు రాకపోవడానికి గల కారణాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఫోన్ చేసి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మందుల కొరత లేకుండా అవసరమైన నిల్వలు ఉంచుకోవాలని, వైద్య పరికరాలు నిరంతరం వినియోగంలో ఉండేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.

# వాంకిడి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సంస్కృతిని చాటిన విద్యార్థినులు....



**పోరు తెలంగాణ అక్టోబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** వాంకిడి మండలం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని వాంకిడి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు నటరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ చేరి పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాధాన్యతను తెలియజేయడం విద్యాసంస్థల బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవం, సామాజిక ఐక్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# బహుజనుల కోసం జీవితాన్ని ధారపోసిన నాయకుడు కాన్షీరామ్

వాంకిడిలో 20వ వర్ధంతి....

నివాళులర్పించిన నేతలు....



**పోరు తెలంగాణ అక్టోబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** వాంకిడి మండలం భారతదేశంలో అణగారిన వర్గాల (బహుజనుల) సామాజిక మార్పు, రాజకీయ చైతన్యం కోసం జీవితాన్ని ధారపోసిన గొప్ప నాయకుడు కాన్షీరామ్ అని ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ అశోక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన ఆయన 20వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.సామాజిక సంస్కర్త, రాజకీయవేత్త అయిన కాన్షీరామ్, బహుజనులను పాలకులుగా మార్చడమే ధ్యేయంగా పనిచేశారని, అందుకే ప్రజలు ఆయనను "బహుజన నాయక్", "మాన్యవర్" అని గౌరవంగా పిలుచుకుంటారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు ఆకర్షితుడై, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ ఉద్యోగులపై జరుగుతున్న వివక్షను ఎదిరించేందుకు ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకున్నారని, బహుజనుల హక్కుల సాధన కోసం కీలక సంస్థలను స్థాపించారని పేర్కొన్నారు.

## కాగజ్‌నగర్‌లో లైఫ్‌లైన్

# రైలులో ఉచిత వైద్య సేవలు

ఈ నెల 16 నుంచి నవంబర్ 4 వరకు,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.



**పోరు తెలంగాణ అక్టోబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కాగజ్‌నగర్ మండలంలో ప్రభుత్వం అందించే వైద్య సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కె. హరిత సూచించారు. శుక్రవారం కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన లైఫ్‌లైన్ రైలులోని పలు విభాగాలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ నుంచి నవంబర్ 4వ తేదీ వరకు ఈ రైలులో వైద్యులు వివిధ రకాల వైద్య సేవలు, చికిత్సలను ఉచితంగా అందిస్తారని తెలిపారు. వైద్య పరీక్షలకు వచ్చేవారు ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు. ఈ ఉచిత వైద్య సేవలపై ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ప్రారంభానికి సిద్ధంగా గంగారం గ్రామ పంచాయతీ కార్యాలయం

20 లక్షల నిధులతో పక్కా భవనం..

హర్షం వ్యక్త పరుస్తున్న తండా ప్రజలు..

**మహేశ్వరం, అక్టోబర్ 9, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** గ్రామ పంచాయతీలకు పక్క భవనాలను నిర్మిస్తున్నారు. అందులో భాగంగా గంగారం గ్రామ పంచాయతీలో 20 లక్షల వీబిజి రాంజీ నిధులతో గ్రామంలో నూతన పంచాయతీ భవనాన్ని నిర్మించారు. 12 వందల చదరపు గజాలలో భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. పంచాయతీలకు పక్కాభవనాలను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులను మంజూరు చేస్తుంది. గ్రామాలలో పరిపాలన సౌలభ్యం కొరకు పంచాయతీ భవనం నిర్మించడం పట్ల తండా ప్రజలు హర్షం వ్యక్త పరుస్తున్నారు. గంగారం గ్రామంలో ఎనిమిది వందల మంది ఓటర్లు ఉంటున్నారు. గ్రామంలో పాత పంచాయతీ కార్యాలయంలో పరిపాలన ఇబ్బందికరంగా మారడంతో కొత్త భవనానికి శ్రీకారం చుట్టారు. పంచాయతీలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గంగారం గ్రామ ప్రజలకు అందించడంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ సఫలమవుతున్నారు. గ్రామంలో రోడ్లు, విద్యుత్తు, మంచినీరు, పారిశుద్ధ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై దృష్టి సారిస్తున్నారు. గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ పంచాయతీ భవన నిర్మాణ




పనులను శరవేగంగా చేపట్టి ప్రారంభానికి సిద్ధం చేశారు. అతి త్వరలోనే పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయడానికి చురుకుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భవనానికి పెయింటింగ్ పనులను పూర్తి చేశారు. భవనం చుట్టూ ఫెన్సింగ్ ను ఏర్పాటు చేశారు. కార్యాలయం చుట్టు మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించే విధంగా కృషి చేస్తున్నారు.

**అతి తొందరలోనే భవనం ప్రారంభోత్సవం..**

**సర్పంచ్ మునావత్ దేవేందర్ నాయక్..**

గంగారం గ్రామంలో పాత గ్రామ పంచాయతీ భవనంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నాము. నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి అతి తక్కువ సమయంలో సహకరించిన



నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మంచి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించడం జరుగుతుంది. గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి. నూతన పంచాయతీ కార్యాలయం అతి తొందరలో పూర్తయినందుకు ఆయన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులకే చేయూత పెన్షన్లు

డీఆర్డీవో దత్తారావు....

వాంకిడిలో వెరిఫికేషన్, నకిలీ సదరం సర్టిఫికెట్ల గుర్తింపు....



**పోరు తెలంగాణ అక్టోబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం అర్హులైన లబ్ధిదారులకే చేయూత పెన్షన్లు అందేలా పకడ్బందీగా వెరిఫికేషన్ చేపట్టాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి (డీఆర్డీవో) బి. దత్తారావు సూచించారు. శుక్రవారం వాంకిడి గ్రామ పంచాయతీలో కొత్త పెన్షన్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో పాటిల్ జోష్ణతో కలిసి పాల్గొన్నారు.దరఖాస్తుదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా అంధత్వం ఉన్నట్లు దరఖాస్తు చేసిన వారి అర్హతలు, వైద్య ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో కొందరికి కంటి చూపు ఉన్నప్పటికీ, గతంలో వంద శాతం అంధత్వం ఉన్నట్లు సదరం సర్టిఫికెట్లు జారీ అయినట్లు గుర్తించారు. దీనిపై దత్తారావు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, నకిలీ ధ్రువపత్రాలు జారీ చేసిన గతంలో పనిచేసిన వైద్య సిబ్బంది, సెర్ప్ సిబ్బంది, మండల స్థాయి సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరి అని, తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్హులకు ఇబ్బంది లేకుండా, అనర్హులు పెన్షన్ పొందకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

# కాక్రోచ్ జనతా పార్టీకి సంపూర్ణ మద్దతు

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ)

తెలుగు రాష్ట్రాల చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు.

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం

వినయ్ కుమార్..

**మహేశ్వరం, అక్టోబర్ 9, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** కేంద్ర ఎన్నికల కమిషనర్ గ్యానేష్ కుమార్ రాజీనామా కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ నాయకుడు అభిజిత్ దీప్కే చేస్తున్న పోరాటానికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) రెండు తెలుగు రాష్ట్రాల చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ లు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓటర్లను తొలగించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. నేడు జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాకు ఆర్.పి.ఐ ఏ, యువజన సంఘం పూర్తి మద్దతును ప్రకటిస్తున్నట్లు వారు ఒక ప్రకటనలో వెల్లడించారు.

# విద్యార్థినులతో బతుకమ్మ ఆడిన కలెక్టర్ హరిత

ఆసిఫాబాద్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా సంబరాలు....



**పోరు తెలంగాణ అక్టోబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కె. హరిత పాల్గొని, విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి, వాటి చుట్టూ చేరి పాటలు పాడుతూ ఆనందంగా పండుగ జరుపుకున్నారు. కలెక్టర్ స్వయంగా ఆటలో పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచడంతో పాటు, మన పండుగల విశిష్టతను భావితరాలకు తెలియజేస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నికిత పంత్ గిరిజన సంక్షేమ శాఖ డీడీ జాదవ్ అంబాజీ, శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే సుల్తానాబాద్ గురుకుల పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**పోరు తెలంగాణ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09, పెద్దపల్లి :** సుల్తానాబాద్ మండల లో మహాత్మ జ్యోతిబాపూలే భూపతి పూర్ గురుకుల పాఠశాలలో బతుకమ్మ తెలంగాణ ఆడిబిడ్డల ఆత్మీయ పండుగ. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే పూలను సేకరించి వాటిని అందంగా పేర్చి గౌరమ్మల కొలుస్తూ తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానంగా ఉంది. పూలను దేవతగా భావించి పూజించే ఈ సాంప్రదాయం తరతరాలుగా కొనసాగుతుంది. ఉయ్యాల పాటలు మహాత్మ జ్యోతిబాపూలే సుల్తానాబాద్ గురుకుల పాఠశాలలో నిన్న అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హెన్రీ, ఐస్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ మరియు పాఠశాల సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు